# స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యం

-కంది శ్రీనివాస రెడ్డి

రాంపూర్ లో పార్టీ జెండా ఆవి ష్కరణ కార్యక్రమానికి హాజరు

డప్పుల చప్పుళ్లతో ఘన స్వా గతం పలికిన శ్రేణులు,గ్రామస్తు లు



5లో




ప్రజాజ్యోతి

ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

శుక్రవారం 24-10-2025 | పేజీలు: 16


# పోలీసు అమరులు చేసిన త్యాగాలను ప్రతి ఒక్కరు స్మరించుకోవాలి



- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్
- పట్టణంలో భారీ ఎత్తున సైకిల్ ర్యాలీ
- స్వయంగా సైకిల్ ర్యాలీలో పా ల్గొని, ర్యాలీ పూర్తి చేసి, సిబ్బం దికి ఆదర్శప్రాయంగా నిలిచిన జిల్లా ఎస్పీ
- ఉత్సాహంగా పాల్గొన్న పోలీసు అధికారులు, సిబ్బంది
- 100 సైకిలతో పట్టణ ప్రధాన పురవీధుల గుండా అమరవీరు లను స్మరించుకుంటూ కొనసా గిన సైకిల్ ర్యాలీ
- జోహార్, జోహార్ అమర వీరు లకు జోహార్, అంటూ నినాదా లతో కొనసాగిన సైకిల్ ర్యాలీ

**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 23, (ప్రజా జ్యోతి)**

పోలీసు అమరవీరుల సంస్మర ణ వారోత్సవాల సందర్భంగా గురువారం సాయంత్రం 6:30 గంటలకు స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద ఏర్పాటు చేసిన సైకిల్ ర్యాలీ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ ముఖ్య అతిథిగా పా ల్గొని, కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ అమర వీ రుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా గురువారం సైకిల్ ర్యాలీని ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ సైకిల్ ర్యాలీ ముఖ్య ఉద్దేశం పోలీసు అమర వీరులు చేసిన త్యాగాలను జి ల్లా ప్రజలకు తెలియజేయాలని సదుద్దేశంతో, పోలీసులు చేసే కఠినతరమైన విధులను ప్రజలకు తెలియజేయాలనే ఉద్దేశం తో నిర్వహించడం జరుగుతుందని

మిగతా 4లో

# విద్యార్థులకు ఓపెన్ హౌస్

- ఉత్సాహంగా పాల్గొని వీక్షించి న 23 పాఠశాలల విద్యార్థులు
- పోలీసు ఆయుధాలు, పోలీసు విధులు, బాంబు స్క్వాడ్, డా గ్స్ స్క్వాడ్ ల పని తీరుపై అవ గాహన
- పాల్గొని వీక్షించిన 600 మంది ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల కళాశాలల విద్యార్థినీ విద్యార్థు లు
- పోలీస్ స్టేషన్ నిర్వహణ, పోలీ స్ స్టేషన్ విధులపై, పోలీస్ స్టే షన్ పనితీరుపై ప్రత్యేక అవ గాహన
- స్వయంగా విద్యార్థులకు ఆ యుధాలు, వేలిముద్రలు, జాగి లాల పనితీరుపై వివరణ
- అమరవీరుల త్యాగాలను ప్రతి ఒక్కరికి తెలియజేయాలి
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

5లో



6లో

# సింగరేణి కీలక ఖనిజ రంగంలో మరో ముందడుగు....

- సింగరేణిలో అరుదైన ఖనిజాల ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు సంసిద్ధం
- త్వరలోనే పైలట్ ప్లాంటు నిర్మాణం
- సింగరేణి సీఎండీ ఎన్. బలరామ్.

# ప్రతిష్టాపనకు సిద్ధంగా ఉన్న ఎల్లమ్మ, గ్రామ దేవతలు



ముస్తాబైన మహాలక్ష్మి మాత మందిరం

**బజార్ హత్నూర్, అక్టోబర్ 24 (ప్రజా జ్యోతి ):** బజార్ హత్నూర్ మండల కేం ద్రములో కొత్తగా మహాలక్ష్మి మందిరం నిర్మాణం గ్రామస్తులు కలిసికట్టుగా ఇటీవల పూర్తి చే శారు. విగ్రహాల ప్రతిష్టాపనకు సిద్ధం చేశారు. ముహూర్తం సైతం ఖరారైంది. ఈ మేరకు అందులో మహాలక్ష్మి విగ్రహం శుక్రవారం (నేడు) ప్రతిష్టించేం దుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇందులో భాగంగా గ్రామంలో ఎన్నోఏళ్లుగా అభివృద్ధికి నో చుకోని గ్రామ దేవతల విగ్రహా ల ప్రతిస్థాపన కూడా పూర్తి చే యనున్నారు. శ్రీ మైసమ్మ, దొడ్డి కాడి మైసమ్మ, మారేమ్మ, ఎల్ల మ్మ, పోచమ్మ, పోతారాజు విగ్ర హాలు కూడా ప్రతిష్టించేందుకు ఏర్పాటు చేశారు. గురువారం విగ్రహాలు ప్రతిష్టాపన మూ ల స్థానాలను, పరిశుభ్రత తో పాటు ముస్తాబు చేశారు. బ జార్ హత్నూర్ ప్రయాణ ప్రాం గణం వద్ద ఎల్లమ్మ గద్దెకు స్థా నిక దివంగత చట్ల ఛత్రపతి బజార్ హత్నూర్ ఆర్టీసీ ప్రయా ణ ప్రాంగణం కు ఉచితంగా ఆ యన సొంత వ్యవసాయ భూ మినుంచి స్థలం విరాళంగా దానం చేశారు. అప్పుడే ఆ స్థ లం పక్కన బజార్ హత్నూర్ ఎల్లమ్మ గుడికోసం కొంత స్థలం



ఇస్తున్నట్లు తెలిపారు. ఆయన కోరిక మేరకు అతని భార్య చ ట్ల సరస్వతి సూచన మేరకు వారి వారసుడు చట్ల సుఖదేవ్ గ్రామస్తులతో కలిసి ఎల్లమ్మ గద్దె నిర్మాణంలో పాలు పంచు కుని గద్దె పూర్తి చేశారు. గ్రామ యువకులు అందరు కలిసి పో చమ్మ, గుడిని, మారెమ్మ, శ్రీ మై సమ్మ, దొడ్డి మైసమ్మ, పోతరా జుల గుడుల వద్ద గద్దెలు సిద్ద పరిచారు. గురువారం సాయం త్రం విగ్రహాలు బజార్ హత్నూ ర్ లో బాజా భజంత్రీలతో శోభ యాత్ర జరిపి వాటి స్థానాలలో వేద మంత్రాలా సాక్షి గా గ్రామ స్తులు సంబురాలు జరిపి కార్య క్రమం చేయుటకు ఉపక్ర మిం చారు. ఇందుకోసం గత 21న ప్రత్యేక సమావేశం జరిపి వా లంటీర్ లకు బాధ్యతలు అప్ప గించారు. మహాలక్ష్మి మందిరం కోసం ఎప్పటినుంచో బజార్ హత్నూర్ గ్రామానికి చెందిన న్యాయవాది ఠాకూర్ దేవేందర్ సింగ్, ఆయన వ్యవసాయభూ మి నుంచి స్థలంతో పాటు మం దిరం వరకు రోడ్డు కోసం కూడా విరాళంగా భూమిని కేటాయిం చారని మహాలక్ష్మి మందిరం క మిటీ సభ్యులు తెలిపారు. శు క్ర వారం మహాలక్ష్మి మందిరం వ ద్ద పెద్ద ఎత్తున పూజ కార్యక్ర మాలు జరిపీ విగ్రహ ప్రతిష్టాప న పూర్తి అయిన పిమ్మట సా యంత్రం అన్న ప్రసాదం వితర ణ ఉంటుందని నిర్వహణ క మిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమం విజయ వంతం చే సేందుకు బజార్ హత్నూర్ గ్రా మంలోని యువకులు, మహి ళలు, పిన్నలు, పెద్దలు తమ వంతు సహకారం అందించి, స కాలంలో పాల్గొనాలని కోరారు.

## వెయిట్ లిఫ్టింగ్ లో పది మంది రాష్ట్రస్థాయి ఎంపిక

**ఖానాపూర్ అక్టోబర్ 23 (ప్రజా జ్యోతి ):** రాష్ట్రస్థాయికి సెలెక్ట్ అయిన విద్యార్థుల జాబితాను జిల్లా స్పోర్ట్స్ కార్యదర్శి రవీందర్ గౌడ్ ప్రకటించారు కే అభిషేక్, పి సిద్ధార్థ మున్యాల పాఠశాల, పి రిషిత్, ఏ విష్ణు టీఎంఆర్ ఇ ఎస్ కళాశాల ఖానాపూర్, కె నవీన్ మస్కాపూర్ పాఠశాల, అయాన్, స్నేహిత్ ఇస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల ఖానాపూర్..శ్రీనిధి మస్కాపూర్ టి సంహిత జామ్ బాలికల కళాశాల.. వర్షిని సారంగాపూర్.. విజ్ఞత మస్కాపూర్ పై క్రీడాకారులు నవంబర్ 7న వరంగల్ లో జరిగే రాష్ట్రస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలో పాల్గొంటారని తెలిపారు..






## అడెల్లి పోచమ్మ దేవస్థాన ఇన్చార్జి ఈవోగా భూమయ్య

**సారంగాపూర్ అక్టోబర్ 23 (ప్రజా జ్యోతి):** మండలంలోని ప్రసిద్ధిగాంచిన అడెల్లి శ్రీ మహా పోచమ్మ దేవస్థానం ఆలయ కార్య నిర్వహణ అధికారిగా ఇన్చార్జి ఈఓ భూమయ్య బాధ్యతలు చేపట్టారు.ఇక్కడ పనిచేసిన ఈఓ రమేష్ జైనూర్ మల్లన్న ఆలయానికి బాధిలీ పై వెళ్ళగా ముదోల్ మండల్ లోని దత్తాత్రేయ మందిర్ ఈఓ గా పని చేస్తున్న భూమయ్య అడెల్లి పోచమ్మ ఆలయ ఇన్చార్జి ఈఓ గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆలయ చైర్మన్ సింగం భోజ గౌడ్ శాలువా తో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రంలో సీనియర్ అసిస్టెంట్ రాజేష్, రికార్డు అసిస్టెంట్ బుచ్చన్న,ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస్ శర్మ, తుమ్మ సాయన్న, లక్ష్మణ్,సోని, గంగోత్రి,సిబ్బంది పాల్గొన్నారు.



## వైభవంగా జీయర్ స్వామి తిరునక్షత్రోత్సవం

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,అక్టోబర్ 23 ,( ప్రజాజ్యోతి ):** నిర్మల్ జిల్లా కేంద్రంలోని జీయర్ వికాస తరంగిణి భవనంలో శ్రీ శ్రీ శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి వారి 69వ తిరునక్షత్ర ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు వికాస తరంగాని సభ్యులు జీయర్ స్వామివారి శిష్యులు అధిక సంఖ్యలో పాల్గొని తిరునక్షత్ర ఉత్సవాలను విజయవంతం చేశారు ఈ కార్యక్రమంలో మొదటగా జ్యోతి ప్రజ్వలన స్వామివారి చిత్రపటానికి తులసి పుష్పమాల సమర్పణ చేసి విష్ణు సహస్రనామ పారాయణం ద్రావిడ దివ్య ప్రబంధం పారాయణం చేసి నివేదన మంగళాశాసనం శాత్తుమరై సమర్పించి స్వామివారి తిరునక్షత్ర తనియ అందరూ కలసి సామూహికంగా అనుసంధానం చేశారు. ఈ సందర్భంగా వికాస తరంగిణి అధ్యక్షులు దాస్యం విజయ్ కుమార్, హనుమంత్ రెడ్డి తదితర సభ్యులు కలసి నిర్మల్ పట్టణ సమీపంలోని మంజులాపూర్ గ్రామంలో పేద ప్రజలకు పండ్లు మరియు అన్న ప్రసాద వితరణ చేశారు.ఈ ప్రసాద వితరణ లో వికాసతరంగిని సభ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా దాస్యం విజయకుమార్ మాట్లాడుతూ జీయర్ స్వామి వారి 69వ తిరునక్షత్రం వికాసతరంగిని భవనంలో వైభవంగా జరుపుకోవటం సంతోషంగా ఉందనీ ,స్వామి వారి అవ్యాజమైన కరుణాకటాక్షం అందరిపై ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ నెల 24నుండి త్రిదండి రామానుజ చిన్నజీయర్ స్వామి మంగళాశాసనంలతో నిర్మల్ జిల్లా లోని ఖానాపూర్ మండలకేంద్రంలో జరిగే శ్రీ గోదా రంగనాథ ఆలయ ప్రతిష్టాపన కార్యక్రమానికి స్వామి వారి శిష్యులు ,భక్తులు అధిక సంఖ్యలో వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజయ కుమార్ కోరారు.

## ఇంజనీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించిన కలెక్టర్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,అక్టోబర్ 23 ,( ప్రజాజ్యోతి ):** జిల్లాలో వివిధ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ శాఖల ఆధ్వర్యంలో నిర్మాణంలో ఉన్న పనులన్నీ ఎప్పటికప్పుడు పూర్తి చేస్తూ ఉండాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. గురువారం రాత్రి కలెక్టరేట్లోని తన చాంబర్లో జిల్లాలో నిర్మాణంలో ఉన్న పనుల పురోగతిపై వివిధ శాఖల



ఇంజనీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వివిధ మండలాల్లో నిర్మాణంలో ఉన్న పనులను గురించి వివరాలను ఆయా శాఖల అధికారులను అడిగి తెలుసుకున్నారు. చేపట్టిన పనులు, పనుల పురోగతి, పూర్తి చేయడానికి ఉన్న గడువు, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. నిర్మాణంలో ఉన్న పనులను ఎప్పటికప్పుడు సంబంధిత శాఖల అధికారులు అంతా పర్యవేక్షిస్తూ ఉండాలని సూచించారు. పనులన్నీ నిర్ణిత గడువులోగా, నాణ్యవంతంగా పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో సీపీఓ జీవరత్నం, వివిధ శాఖల ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ అధికారులు సందీప్, వేణుగోపాల్ సునీల్ కుమార్, గంగాధర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రాండ్‌పేరెంట్స్ పాదపూజ





**ఇచ్చోడ, అక్టోబర్ 23, (ప్రజా జ్యోతి):** వయోవృద్ధులు సమాజానికి చేసిన సేవలు చిరస్మరణీయ మని, పిల్లలు వారి పట్ల ప్రేమ, గౌరవం పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ రాజార్షి షా అన్నా రు. గురువారం ఇచ్చోడ మం డలం బోరిగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిం చిన 'ఆరోగ్య పాఠశాల' కార్య క్రమంలో భాగంగా హెల్ప్ ఏజ్ ఇండియా సంస్థ, వయోవృద్ధు ల సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వ హించిన "గ్రాండ్‌పేరెంట్స్ డే" పాదపూజ కార్యక్రమం కలెక్టర్ జ్యోతి వెలిగించి ప్రారంభించా రు.ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు వారి అమ్మమ్మ, తాతయ్యలకు పాదపూజ చే శారు. పూలు సమర్పించి, వారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల యోగా ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ, "గ్రాండ్‌పేరెంట్స్ మన కుటుంబాల మూలస్థం భాలని, వారు సృష్టించిన విలు వలే నేటి తరానికి మార్గదర్శ నం అన్నారు. వయస్సు పెరి గినా వారి అనుభవం, ఆలోచ నలు ఎప్పటికీ సమాజానికి దారి చూపిస్తాయని, యువ తరం పెద్దల స్ఫూర్తితో ముం దుకు సాగాలన్నారు. తర తరా ల మధ్య బంధాన్ని బలోపేతం చేసే కార్యక్రమాలు సమాజంలో విలువల పరిరక్షణకు దోహదం చేస్తాయని కలెక్టర్ పేర్కొన్నా రు. వయోవృద్ధులు, అనుభ వ జ్ఞులు, వారి సూచనలు, సల హాలు యువతకు మార్గదర్శ కమని చెప్పారు. విద్యార్థులు పెద్దలను గౌరవించి, వారి జీవి త అనుభవాలను పాఠాలుగా తీసుకోవాలని సూచించారు. అనంతరం కలెక్టర్, వయోవృ ద్ధులను, అధికారులను శాలు వాలతో సన్మానించారు. అనం తరం విద్యార్థులు, అధికారు లు, వృద్ధులతో కలిసి కలెక్టర్ పాఠశాల ప్రాంగణంలో మొక్క లు నాటారు.అంతకుముందు పాఠశాలలో వయోవృద్ధుల సం క్షేమం, సేవలు, సమస్యల పరి ష్కారం పై హెల్ప్ ఏజ్ ఇండి యా ఆధ్వర్యంలో నిర్వహించి న వర్క్‌షాప్ లో కలెక్టర్ పాల్గొ న్నారు. వృద్ధుల కోసం ప్రభు త్వం చేపడుతున్న సంక్షేమ ప థకాలను సమర్థవంతంగా అ మలు చేయాలని,సంబంధిత అధికారులను ఆదేశించారు. వృద్ధుల ఆత్మగౌరవాన్ని కాపా డే విధంగా సమాజం వ్యవహ రించాల్సిన అవసరాన్ని కలెక్టర్ వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సంక్షేమ అధి కారి మిల్కా, వయోవృద్ధుల స మాఖ్య అధ్యక్షులు దేవిదాస్ దేశ్ పాండే, ఉపాధ్యక్షులు ఎం గంగాధర్, సెక్రెటరీ రాం కులక ర్ణి, అధికారులు, ఉపాధ్యా యులు, తదితరులు పాల్గొన్నా రు.






## గోసంరక్షుడు సోనుసింగ్ పై కా ల్పులు జరిపిన వారిని కఠినం గా శిక్షించాలి

**బిజెపిల్ పి నేత, నిర్మల్ ఎమ్మె ల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి**

**ముధోల్ ఎమ్మెల్యే పవార్ రా మా రావ్ పటేల్**

**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 23, (ప్రజా జ్యోతి):** హైదరాబాదులో గో రక్షకుడు ప్రశాంత్ సింగ్ సోను పై కాల్పు లు జరిపిన దుండగులను కఠి నంగా శిక్షించాలని బిజెపిల్ పి నేత నిర్మల్ ఎమ్మె ల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, ముధోల్ ఎమ్మె ల్యే పవార్ రామారావ్ పటేల్ డిమాండ్ చేశారు. గురువారం హైదరాబాద్ లో ని ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న సో నూసింగ్ ను వారు పరామర్శిం చారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడారు. బీజే ఎల్పి నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి తో పాటు ఎమ్మెల్యే పా ల్వాయి హరీష్ బాబు తో కలి సి సోనుసింగ్ ను పరామర్శిం చారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాల నలో హిందువులకు రక్షణ లే కుండా పోతుందన్నారు. సోన్ సింగ్ పై దాడి వెనుక ఉన్న వా రిని తక్షణమే పోలీసు యం త్రాంగం గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ప్ర శాంత్ సింగ్ లాంటి గోరక్షకుల పై అసత్య ప్రచారాలు మాను కోవాలన్నారు. హిందువుల మ నోభావాలకు ముడి పడినటు వంటి గోవులను రక్షించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పై ఉందన్నారు. సోను సింగ్ కు టుంబాన్ని బిజెపి పార్టీ తరుపు న ఆదుకుంటామన్నారు. తక్ష ణమే కాల్పులు జరిపిన దుండ గులను పట్టుకోవాలని లేని ప క్షంలో ఆందోళన పోరాటాలను తీవ్రతరం చేస్తామన్నారు.









## యువత మదకద్రవ్యాలు విడాలి ఎస్సై శ్రీకాంత్

**సారంగాపూర్ అక్టోబర్ 23 (ప్రజాజ్యోతి):** పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా నిర్మల్ జిల్లా ఎస్పీ డా,జానకీ షర్మిల ఐపీస్ ఆదేశాల మేరకు సారంగాపూర్ జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల లో విద్యార్థి విద్యార్థినిలకు మత్తు పదార్దాలు ముప్పు అంశం పైన వ్యాస రచన పోటీలు నిర్వహించమని ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ప్రేమ్ సింగ్ మాధవ్ రమణ పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## వాయి పేట బీట్ ఆఫీసర్ సస్పె న్షన్

**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 23, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం సిరిచెల్మ టైగర్ జోన్ పరిధిలో ని సిరికొండ మండ లం వాయిపేట సెక్షన్ పరిధిలో దాదాపు ఒక ఎకరం అడవిని ఇటీ వల స్మగ్లర్లు నరికి వేతకు గరైంది. ఈ విషయం ఆలస్యం గా తెలుసుకున్న జిల్లా అటవీ శాఖ అధికారులు ఆ ప్రాంతాని కి చెందిన బీట్ ఆఫీసర్ పై స స్పెన్షన్ వేటు వేశారు. వాయి పేట బీట్ ఆఫీసర్ గా పని చే స్తున్న ప్రవళిక ను సస్పెండ్ చే స్తూ జిల్లా అటవీ శాఖ అధికా రులు ఉత్తర్వులు జారీ చేశా రు. ఇటీవల సిరికొండ మండ లం వాయిపేట సమీపంలో టై గర్ జోన్ అటవీ ప్రాంతంలో ని దాదాపు ఒక ఎకరం వరకు అ డవి నరికి వేతకు గురైనట్లు తె లిసింది. ఈ మేరకు విధుల ప ట్ల సంబంధిత అధికారినిర్లక్ష్యం వహించడం వల్లే స్మగ్లర్లు ఈ అ డవిని నరికి వేశారని భావిస్తూ జిల్లా అటవీశాఖ అధికారులు ఆ ప్రాంత బీట్ ఆఫీసర్ గా పని చేస్తున్న ప్రవళికను సస్పెండ్ చే స్తూ గురువారం ఉత్తర్వులు జా రీ చేశారు. అడవి నరికి వేత స మాచారం అధికారులకు తెలు పకపోవడం, విధులపట్ల నిర్ల క్ష్యంగా వ్యవహరించడం పట్ల ఈ సస్పెన్షన్ వేటు వేసినట్లు సి రి చెల్మ టైగర్ జోన్ రేంజ్ ఆఫీస ర్ నాగస్వామి తెలిపారు.

## మూఢనమ్మకాలపై పోలీసుల అవగాహన సదస్సు ఎస్సై రాహుల్ గైక్వాడ్

**ఖానాపూర్ అక్టోబర్ 23( ప్రజా జ్యోతి) :** ఖానాపూర్ మండలంలోని బాధనుకుర్తి గ్రామంలో ప్రజల మూడ నమ్మకాలపై ఖానాపూర్ పోలీసులు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఎస్సై రాహుల్ గైక్వాడ్ మాట్లాడుతూ ప్రజల్లో పెంపొందుతున్న మూఢనమ్మకాల్ని నివారించేందుకు గ్రామ గ్రామాన అవగాహన సదస్సులు నిర్వహిస్తు నట్లు తెలిపారు అలాగే ఆన్లైన్ మోసాలను సైబర్ నేరస్తులను గుర్తించి వెలగాలని ఎస్ఐ అన్నారు





## శ్రీశ్రీశ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు

### మాజీ మార్కెట్ చైర్మన్ కల్వకుంట్ల నారాయణ కు ఆహ్వానం

**ఖానాపూర్ అక్టోబర్ 23 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలో 41 సంవత్సరాల క్రితం భక్తాదులతే నిర్మించి అత్యంత వైభవంగా ఘనంగా అభివృద్ధి చెందిన దశలో ప్రతి ఎట కార్తీక మాసంలో వచ్చే బ్రహ్మోత్సవాలకు మాజీ మార్కెట్ చైర్మన్ కల్వకుంట్ల నారాయణను ఆలయ కమిటీ ఆహ్వానించింది నవంబర్ 1 నుండి జరిగే బ్రహ్మోత్సవాల్లో ప్రత్యేక నిత్య పూజలతో పాటు హెూమాలు యాగాలు లక్ష్మి వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం రథోత్సవం జాతర తదితర కార్యక్రమాలుజరుగుతాయన్నారు ఈ సందర్భంగా గ్రామ ముక్యులను సహాయ సహకారాలు అవసరమని ఆలయ కమిటీ అధ్యక్షులు అడ్డగట్ల రాజన్న కార్యదర్శి నిమ్మల రమేష్ ఇతర కమిటీ కార్యవర్గం లింగాల రామ్ లక్ష్మణ్ నడివట్ల రమేష్ సాంబారు ఎల్లప్ప సుధాకర్ తదితరులు ఉన్నారు ఆది నుంచి ఈ ఆలయానికి అర్చకులుగా వేద పండితులు చక్రపాణి వాసుదేవ చార్యులు వారి తనయులు పండితులు చక్రపాణి నరసింహమూర్తి లు వ్యవహరిస్తున్నారు

## అట్టహాసంగా ప్రారంభమైన జిల్లాస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలు




**ఖానాపూర్ అక్టోబర్ 23 (ప్రజా జ్యోతి ) :** ఖానాపూర్ పట్టణంలో వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలు స్థానిక ఎ సి ఈ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీడీవో రమాకాంత్ ఎస్ ఐ రాహుల్ గైక్వాడ్ జిల్లా స్పోర్ట్స్ సెక్రటరీ రవీందర్ గౌడ్ ప్రారంభించారుఈ పోటీలలో యూత్ విభాగం, జూనియర్ విభాగం, సీనియర్ విభాగం లలో నిర్మల్ జిల్లా నుండి వివిధ ప్రాంతాల నుంచి 40 మందిక్రీడాకారులు పాల్గొనడం జరిగింది,, వక్తలు మాట్లాడుతూ శారీరకంగా ఆరోగ్యంగా ఉన్నప్పుడే మానసిక ఆరోగ్యాన్ని పొందుతారని ప్రతి విద్యార్థి తన జీవనశైలిలో క్రీడలను భాగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో ఏ సి ఈ స్కూల్ మేనేజింగ్ డైరెక్టర్ అబ్బు బాయ్ , కరస్పాండెంట్ షేక్ అజార్ వెయిట్ లిఫ్టింగ్ అధ్యక్షులు షోయబ్ హుస్సేన్, కార్యదర్శి షేక్ ఇమ్రాన్, ఆర్చరీ కోచ్ అంబేద్కర్ ప్రిన్సిపల్ శ్రీకాంత్ కిషోర్ వివిధ మండలాల నుంచి వచ్చిన క్రీడాకారులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

### తడిసిన సోయా పట్టించుకోని అధికార యంత్రాంగం ప్రజా ప్రతినిధులు

**సారంగాపూర్ అక్టోబర్ 23 (ప్రజా జ్యోతి):** మండలంలో బుధవారం కురిసిన వర్షానికి మండలకేంద్రంలో గల మార్కెట్ యార్డులో ఆరబెట్టిన సోయా చిక్కుడు పంట తడిసిపోయింది. టార్పాలిన్లతో కప్పి కాపాడుకునేందుకు పంట పండించిన రైతులు ప్రయత్నించినా, పంట తడిసిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. చేతికొచ్చిన పంటను విక్రయని మార్కెట్ కు తెస్తే ప్రభుత్వం కొనుగోళ్లు ప్రారంభించాక పోవడంతో ఇబ్బంది ఏర్పడిందని రైతులు వాపోయారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే కొనుగోలు ప్రారంభించి రైతులను ఆదుకోవాలని కోరారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

### జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 23, (ప్రజా జ్యోతి):** జిల్లాలో ప్రభుత్వ విద్యాసంస్థల విద్యార్థులు పదో తరగతిలో 100 శాతం ఉత్తీర్ణత సాధించే లక్ష్యంతో ప్రతి పాఠశాల సిబ్బం ది సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. గురువా రం సాయంత్రం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో పదో తరగతి ఫలితాల మెరుగుద లపై సమీక్షా సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఐ టి డి ఏ పి ఓ, జిల్లా ఇంచార్జి విద్యాశాఖ అధికారి ఖుష్బూ గుప్తాతో కలిసి కలెక్టర్ విద్యార్థు ల హాజరు, ఫలితాల మెరుగు దల, బోధన నాణ్యత, శాతం పెంపు చర్యలపై విస్తృతంగా చర్చించారు. వంద శాతం ఉత్తీర్ణత సాధించే లక్ష్యంతో సమగ్ర మైన ప్రణాళికను రూపొందిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో గత ఏ డాది ఎస్సెస్సి ఫలితాలను దృ ష్టిలో ఉంచుకొని ఈసారి మరిం త శాతం పెంచే దిశగా ఉపాధ్యాయులు సమిష్టిగా కృషి చే యాలని సూచించారు. విద్యార్థుల్లో ఉత్సాహం నింపేలా ప్రతి పాఠశాలలో మోటివేషన్ సెష న్ లు, కౌన్సిలింగ్ కార్యక్రమా లు నిర్వహించాలని ఆదేశించా రు. అలాగే, ప్రతి పాఠశాలలో పేరెంట్స్ మీటింగ్ ఈ వారంలో తప్పనిసరిగా నిర్వహించాలని సూచించారు. చదువులో వెను కబడిన విద్యార్థులకు ప్రత్యేక కోచింగ్ క్లాసులు ఏర్పాటు చే యాలని, నవంబర్ 1వ తేదీ నుంచి ఎస్ ఎస్ సి విద్యార్థుల కు ప్రత్యేక తరగతులు ప్రారం భించి



జనవరి 10 నాటికి సిల బస్ పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం గ్రాండ్ టె స్ట్%-%1, గ్రాండ్ టెస్ట్%-%2 నిర్వహిం చి విద్యార్థుల సమర్థ్యాలను అంచనా వేయాలని సూచించా రు. ఇంగ్లీష్, తెలుగు మాధ్యమ పాఠశాలల్లో బోధన నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ముఖ్యంగా ఐటిడిఏ పరిధిలోని పాఠశాలల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించేందుకు సమిష్టిగా కృషి చేయాలని కలెక్టర్ అన్నా రు. ప్రతి పాఠశాలలో విద్యార్థు ల హాజరు వంద శాతం నమో దయ్యేలా ఉపాధ్యాయులు, ఎంఈఓ లు పర్యవేక్షణ చే యాలని సూచించారు. అనం తరం వివిధ పాఠశాలల ప్రధా నోపాధ్యాయులకు స్పోర్ట్స్ కి ట్లను జిల్లా కలెక్టర్, ప్రాజెక్టు అ ధికారి పంపిణీ చేశారు. ఈ సమావేశంలో విద్యాశాఖ అధి కారులు గజానాన్, సుజాత్ ఖా న్, జగన్, ఎం ఈ ఓ లు, కాంప్లె క్స్ హెడ్మాస్టర్లు, ఉపా ధ్యా యులు తదితరులు పాల్గొన్నా రు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి

**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 23, (ప్రజా జ్యోతి):** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారుల ను ఆదేశించారు. ఇచ్చోడ మం డలంలోని బోరిగామ గ్రామం లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతిని జిల్లా కలెక్టర్ గురు వారం పరిశీలించారు. ఈ సం దర్భంగా లబ్ధిదారులు, అధికా రులతో కలెక్టర్ మాట్లాడారు. ప్రతి లబ్ధిదారికి కేటాయించిన ఇళ్లను సమయానికి పూర్తి చే యాలని సూచించారు. పనుల నాణ్యతపై ఎటువంటి రాజీ ప డకూడదని, నిర్దేశిత గడువు లోగా ఇళ్లు పూర్తి అయ్యేలా చ ర్యలు తీసుకోవాలని అధికారు లు, కాంట్రాక్టర్లనుఆదేశించారు. లబ్ధిదారులు కూడా ఇళ్ల నిర్మా ణంలో చురుకుగా పాల్గొని, అందించిన సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. గ్రామంలో ప్రస్తుతం కొనసాగుతున్న పనులను పరిశీలించిన కలెక్టర్, ని ర్మాణ స్థితిని అధికారులతో స



మీక్షించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రమేష్, ఎంపీడీవో సత్యానంద్, ఇంజనీరింగ్ అధి కారులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

### గిరిజన సహకార సంస్థ (జిసి సి) ఆసిఫాబాద్ సొసైటీ మేనే జర్ గా సందీప్ కుమార్ కు అ దనపు బాధ్యతలు

**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 23, (ప్రజా జ్యోతి):** గిరిజన సహకార సంస్థ(జిసిసి) ఆసిఫాబాద్ సొసైటీ మేనేజర్ గా ఉట్నూరు డివిజనల్ మేనే జర్ (డిఎం) గుడిమళ్ల సందీప్ కుమార్ ని నియమిస్తూ ప్రభు త్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు గురువారం ఆసిఫా బాద్ జిల్లా కేంద్రంలో ని గిరిజన సహకార సంస్థ సొసైటీ కార్యా లయంలో మేనేజర్ గా బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ప నిచేస్తున్న మేనేజర్ ఆర్.తారా చంద్ అనారోగ్య కారణాలతో సెలవు పై వెళ్ళటంతో సందీప్ కుమార్ బాధ్యతలు చేపట్టా రు. కార్యాలయ సిబ్బంది సదా శివం, గోవిందరావు, చందు, సంతోష్, ప్రియాంక తదితరు లు సందీప్ కుమార్ కి శుభా కాంక్షలు తెలిపారు.



### పోలీసు అమరులు చేసిన త్యాగాలను ప్రతి ఒక్కరు స్మరించు కోవాలి

అన్నారు. ఈ ర్యాలీ పట్ట ణంలోని స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద గల తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద జెం డా ఊపి ప్రారంభమై ఎన్టీఆర్ చౌక్, వినాయక్ చౌక్, దేవి చం ద్ర చౌక్, గాంధీ చౌక్, అంబేద్క ర్ చౌక్, నేతాజీ చౌక్, బసవేశ్వ ర చౌక్, బస్టాండ్ మీదుగా స్థాని క ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ప్రాంగణం లో ముగిసింది. ఇలాంటి ప్రజాహిత కార్యక్రమాలు పోలీసు అమరవీరులను అనుని త్యం స్మరించుకుంటూ, నిరంత రం ప్రజలలో చిరస్మరణీయం గా ఉండటానికి నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇ లాంటి కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజలలో పోలీసుల స త్సంబంధాలను మెరుగు పరుచుకుంటూ, పబ్లిక్ పోలీస్ రిలే షన్ ను పెంపొందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి సురేందర్ రావు, డీఎస్పీలు పోతారం శ్రీని వాస్, ఎల్ జీవన్ రెడ్డి, కమతం ఇంద్రవర్ధన్, పట్టణ సిఐలు, రి జర్వ్ ఇన్స్పెక్టర్లు, ఎస్సైలు సిబ్బంది తదితరులు పాల్గొన్నా రు.

# విద్యార్థులకు ఓపెన్ హౌస్





**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 23, (ప్రజా జ్యోతి):** పోలీసు అమరవీరుల సంస్మర ణ వారోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రజాహిత కార్యక్రమాలలో భాగంగా గురు వారం పాఠశాల, కళాశాల వి ద్యార్థినీ, విద్యార్థులకు పోలీస్ వినియోగించే ఆయుధాలు పో లీసులు అత్యవసర సమయం లో ఉపయోగించే పనిముట్లపై ప్రత్యేకంగా స్థానిక పోలీసు ఏ ఆర్ హెడ్ క్వార్టర్స్ లో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించా రు. ఈ కార్యక్రమాన్ని జిల్లా ఎ స్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ ప్రారంభించారు. ఈ సందర్భం గా ఆదిలాబాద్ పట్టణంలోని పలు ప్రైవేటు ప్రభుత్వ పాఠశా ల విద్యార్థిని, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కా ర్యక్రమంలో దాదాపు 823 ప్ర భుత్వ, ప్రైవేటు పాఠశాలల నుండి దాదాపు 600 మంది విద్యార్థులు పాల్గొని పోలీసు చేసే విధులపై, పోలీసులు విని యోగించే ఆయుధాలపై, పోలీ సులు బాంబులను కనుగొని ప నిముట్లపై, యంత్రాలపై దొం గలను పట్టుకునేందుకు అను వుగా ఉండే వేలిముద్రలను కనుగొనే విధానాలపై, మాదక ద్రవ్యాలను, బాంబులను, పే లుడు పదార్థాలను కనుగొనే జాగిలాల పనితీరును విద్యా ర్థులకు సవివరంగా వివరించా రు. జిల్లా ఎస్పీ స్వయంగా వి ద్యార్థులకు ఆయుధాల పనితీ రు, వేలిముద్రంలో కనుక్కునే విధానం, పోలీసు వ్యవస్థలో జాగిలాల పనితీరు పై విద్యార్థి నులకు వివరించారు. పోలీసు అమర వీరులను స్మరించు కుం టూ, వారు చేసిన త్యాగాలను గుర్తు చేస్తూ, వారం రోజులు పాటుగా చేసే ఈ ప్రజాహిత కార్యక్రమాలలో ప్రజలు విద్యా ర్థులు పాల్గొనాలని పిలుపు ని చ్చారు. ప్రస్తుత ఆదిలాబాద్ జిల్లా ప్రశాంత వాతావరణంలో కొనసాగడానికి ఒకప్పటి పోలీ సు అమరవీరులు చేసిన ప్రాణ త్యాగాల ఫలితమేనని గుర్తు చేశారు. అదేవిధంగా విద్యార్థిని విద్యార్థులకు పోలీస్ స్టేషన్ పనితీరు పోలీస్ స్టేషన్ విధు లపై పూర్తి అవగాహనను క ల్పించడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా ఆయు ధాలను వివరించే క్రమంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, ఆ యుధాలు తయారీ కేంద్రాలు, తయారీ సంవత్సరం, తయా రు చేసే సంస్థ, తయారు చేసిన దేశాల పేర్లు వివరాలను వెల్ల డించారు. అదేవిధంగా బాంబు స్క్వాడ్ బృందం వారు విఐపి ల సందర్శన సమయంలో రో డ్డుకు ఇరువైపులా ప్రయాణిం చే దారులు, కల్వర్టులు, హెలి కాప్టర్ నిలుపు ప్రదేశాలు, బాం బులు తనిఖీ చేయడం విని యోగించే పరికరాలు డీప్ స ర్చ్, మెటల్ డిటెక్టర్, నాన్ లీ నియర్ జంక్షన్ డిటెక్టర్ హ్యాండ్ మెటల్ డిటెక్టర్ డోర్ ఫ్రేమ్ మె టల్ డిటెక్టర్ లాంటివి విద్యా ర్థులకు సవివరంగా వివరించా రు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి సురేందర్ రావు, డీ ఎ స్పీలు పోతారం శ్రీనివాస్, ఎల్ జీవన్ రెడ్డి, కమతం ఇంద్రవర్ధ న్, పటన సీఐలు బి సునీల్, కె నాగరాజు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు టి మురళి, ఎన్ చంద్రశేఖ ర్, రిజర్వ్ సిబ్బంది, ఫింగర్ ప్రిం ట్, కమ్యూనికేషన్, డాగ్ స్క్వా డ్, బాంబు స్క్వాడ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

---



## స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యం

**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 23, (ప్రజా జ్యోతి):** రాంపూర్ గ్రామ ప్రజల సమస్య ల పరిష్కారం కోసం తాను శా య శక్తులా కృషి చేస్తానని ఆది లాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి అన్నారు. గురువారం భోరజ్ మండలం రాంపూర్ గ్రామంలో ఆయన పర్యటించారు. స్థానిక కాంగ్రెస్ శ్రేణులు గ్రామస్తులు ఆ యనకు డప్పు చప్పుళ్లతో ఘ న స్వాగతం పలికారు. గ్రామం లో పార్టీ జెండాను ఆవిష్కరిం చారు. స్థానిక ఎన్నికల కు సం సిద్ధంగా ఉండాలని పిలుపు ని చ్చారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో రాంపూర్ గ్రామం తనను ఓట్ల తో ఆశీర్వదించిందన్నారు. ఎ లాంటి ఆపద వచ్చినా ఆదుకు నే బాధ్యత తనదన్నారు. గతం లో కాంగ్రెస్ పార్టీ కి ఎప్పుడు రాని విధంగా ఓట్లు 48 వేలకు పైగా ఓట్లు వచ్చినాయన్నారు. తన సంపాదనలో 50 శాతం ప్రజల కోసమే ఖర్చు పెడతాన న్నారు. ఆదిలాబాద్ కి ఎప్పు డు ఏ పని మీద వచ్చిన తన క్యాంప్ ఆఫీస్ కి వచ్చి భోజనం చేయాలని కోరారు. త్వరలో రానున్న స్థానిక సంస్థల ఎన్నిక ల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాల ని కోరారు. గ్రామంలో మంచి కార్యక్రమాన్ని నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, గ్రామస్థులకు ఆయన ధన్యవాదాలు తెలిపా రు. ఈ కార్యక్రమంలో నాయకు లు గిమ్మ సంతోష్ రావు, జైనథ్ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లూ రి అశోక్ రెడ్డి , జైనథ్ ఆలయ చైర్మన్ రుకేష్ రెడ్డి , మునిగెల విఠల్, సందా నర్సింగ్ , శాంత న్ రావు , ఎంఏ షకీల్,రాంరెడ్డి, ఉదయ్ కిరణ్,సంతోష్,బత్తుల శ్రీనివాస్, ఉట్ల దిలీప్, ఉంట్ల ప్ర వీణ్, నిరటి సంతోష్, నిరటి ని తిన్, మాధవి ప్రవీణ్, ఆత్రం న వీన్, ఆత్రం భూమన్న. నర్రా విఠల్ భోరాజ్ జైనథ్ మండ లాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

---

## కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యం విక్రయించి రైతులు మద్దతు ధర పొందాలి

**...జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల ప్రతినిధి అక్టోబర్ 23 ప్రజా జ్యోతి:** రైతు సంక్షేమంలో భాగంగా 2025 - 26 వానాకాలం సంబంధిత వరి ధాన్యం కొరకు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధరతో రైతుల వద్ద నుండి ధాన్యం సేకరిస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, జిల్లా పౌరసరఫరాల అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ లతో కలిసి వరి ధాన్యం కొనుగోలు సంబంధిత గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి 2025 - 26 వానాకాలం సంబంధిత వరి ధాన్యాన్ని రైతుల వద్ద నుండి మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రేడ్ ఏ రకానికి క్వింటాలుకు 2 వేల 389 రూపాయలు, సాధారణ రకానికి క్వింటాలుకు 2 వేల 369 రూపాయలుగా మద్దతు ధర నిర్ణయించడం జరిగిందని, సన్న రకం వడ్లకు మద్దతు ధరతో పాటు అదనంగా క్వింటాలుకు 500 రూపాయలు చెల్లించడం జరుగుతుందని తెలిపారు. రైతులు నిబంధనలను పాటిస్తూ తేమశాతం, తప్ప, తాలు లేకుండా నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని తెలిపారు. జిల్లాలో 4 ఏజెన్సీల ద్వారా 31 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ పరిధిలో 147, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పరిధిలో 91, మెప్మా పరిధిలో 7, డి సి ఎం ఎస్ పరిధిలో 56 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి ధాన్యం సేకరించడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా త్రాగునీరు, నీడ ఇతర మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు గన్నీ సంచులు, టార్పాలిన్ కవర్లు, ఎలక్ట్రానిక్ తూకం యంత్రాలు, ప్యాడి క్లీనర్లు ఇతర సౌకర్యాలు సమకూర్చడం జరుగుతుందని తెలిపారు. ఇందుకు అనుగుణంగా జిల్లాలోని అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన ఏర్పాట్లతో ధాన్యం సేకరణకు సిద్ధంగా ఉండాలని తెలిపారు. రైతులు దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

---

## ప్రభుత్వ ఆసుపత్రిని సంద ర్శిం చిన అదనపు డి ఎం %డ%ఎచ్ ఓ డాక్టర్ మనోహర్

**బజార్హత్నూర్, అక్టోబర్ 23 (ప్రజా జ్యోతి):** బజార్ హత్నూర్ మండల ప్ర భుత్వ ఆసుపత్రి కి గురువారం రోజు ఐ టీ డిఏ ఉట్నూర్ ) అ దనపు జిల్లా వైద్య అధికారి డాక్టర్ మనోహర్ సందర్శించి ప్రాథమిక పరిశీలన చేశారు. గర్భిణీస్త్రీలకు, బాలింతలకు తగిన చికిత్స అందించాలని పౌష్టిక ఆహారం తీసుకోను విధంగా మహిళలకు సూచ నలు ఇవ్వాలన్నారు.నాన్ కమ్యూనికేబుల్ వ్యాధులకు చికిత్స అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శిల్పా, సబ్ యూనిట్ ఆఫీసర్ పవార్ రవీందర్, ఆరోగ్య విస్తరణ అధి కారి సూర్య ప్రకాష్, హెల్త్ సూ పర్ వైజర్లు పవార్ రవీందర్, సుశీల, ఆరోగ్య కేంద్రం కార్యక ర్తలు, సిబ్బంది తదితరులు ఉన్నారు.



# సింగరేణి కీలక ఖనిజ రంగంలో మరో ముందడుగు....

మంచిర్యాల ,23,అక్టోబర్ ,(ప్రజాజ్యోతి ): సింగరేణి సంస్థ తన వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా కీలక ఖనిజ రంగంలో కూడా ప్రవేశించాలని నిర్ణయించిన నేపథ్యంలో ఈ దిశగా మరో ముందడుగు వేసింది. రాష్ట్ర ప్రభుత్వ సూచన మేరకు సింగరేణి ప్రాంతంలో రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ గుర్తించి ఉత్పత్తి చేయడానికి ఒక ప్రయోగాత్మక ప్లాంటు నిర్మాణం చేపట్టాలని నిర్ణయించింది. ఈ మేరకు హైదరాబాద్ సింగరేణి భవన్ లో గురువారం కేంద్ర ప్రభుత్వ అధికారిక పరిశోధన సంస్థ ఎన్.ఎఫ్.టి.డి.సి (నాన్ ఫెర్రస్ మెటీరియల్స్ టెక్నాలజీ డెవలప్ మెంట్ సెంటర్) తో ఒక ఒప్పందం కుదుర్చుకుంది. ఈ కార్యక్రమంలో సింగరేణి సంస్థ తరఫున ఛైర్మన్ మరియు ఎండీ ఎన్. బలరామ్, ఎన్.ఎఫ్.టి.డి.సి నుంచి ఎన్ఎఫ్టీడీసీ డైరెక్టర్ బాలసుబ్రమణియన్ ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. ఈ వివరాలను సిఎండీ ఎన్. బలరామ్ వివరించారు . రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం సింగరేణి సంస్థ తన వ్యాపార విస్తరణ చర్యలను మరింత వేగవంతం చేస్తుందని, దీనిలో భాగంగా సింగరేణి ప్రాంతంలో లభ్యమవుతున్న రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ ఉనికిని తెలుసుకోవడానికి, లభ్యమవుతున్న రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ ను ఉత్పత్తి చేయడానికి ప్రయోగాత్మకంగా ఒక ప్లాంట్ ను కొత్తగూడెం ప్రాంతంలో ఏర్పాటు చేయాలని నిర్ణయించామని తెలిపారు. దీనికి సంబంధించిన సాంకేతిక సహాయాన్ని ఎన్.ఎఫ్.టి.డి.సి సంస్థ నుంచి తీసుకుంటుం న్నామన్నారు. ఈ ప్రయోగాత్మక ప్లాంట్ లో సింగరేణి ఓవర్ బర్డెన్ మట్టిలో లభించే రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ తో పాటు, సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం నుంచి వెలువడే ఫ్లై యాష్ లోను, ఇతర వేస్ట్ మెటీరియల్స్ లోను లభ్యమయ్యే రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ ను గుర్తిస్తామని, ప్రయోగాత్మకంగా వీటిని ఉత్పత్తి చేయడం కూడా జరుగుతుందన్నారు. రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ లభ్యతా శాతం, ఉత్పత్తికి గల అవకాశాలు, వ్యాపార కోణంలో లాభదాయకత తదితర విషయాలను దృష్టిలో పెట్టుకొని తదుపరి పెద్ద ఎత్తున ప్లాంట్లను ఏర్పాటు చేసే అవకాశం ఉందన్నారు. ఈ సందర్భంగా ఎన్.ఎఫ్.టి.డి.సి ఉన్నతాధికారులు మాట్లాడుతూ, సింగరేణి సంస్థలో తాము ఇప్పటికే పరిశోధనలు ప్రారంభించామని, కొన్ని కీలక ఖనిజాలు ఓవర్ బర్డెన్ మట్టిలోనూ, సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం నుండి వెలువడే ఫ్లై యాష్ లోను ఉన్నట్లు గుర్తించామని, కొత్తగా స్థాపించనున్న పైలట్ ప్లాంటు ద్వారా మరింత సమగ్రమైన సమాచారం లభించనుందన్నారు. సింగరేణి సంస్థతో కలిసి పనిచేయడం తమకు ఏంతో సంతోషంగా ఉందన్నారు. ఈకార్యక్రమంలో సింగరేణి డైరెక్టర్ (పి అండ్ పి) కె.వెంకటేశ్వర్లు, జీఎం(కో ఆర్డినేషన్, మార్కెటింగ్) టి. శ్రీనివాస్, జీఎం (బిజినెస్ డెవలప్మెంట్) రాందాస్, జీఎం (ఎక్స్ ప్లోరేషన్) శ్రీనివాసరావు, ఎన్.ఎఫ్.టి.డి.సి డిప్యూటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ లోకేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# " మెగా జాబ్ మేళా " నిరుద్యోగ యువతకు వరం

మంచిర్యాల ,23,అక్టోబర్ ,(ప్రజాజ్యోతి ):నిరుద్యోగయువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్న ప్రజా ప్రభుత్వ నిర్ణయానికి అనుగుణంగా బెల్లంపల్లిలో సుమారు 80 కి పైగా ప్రైవేటు కంపెనీల వారితో మెగా జాబ్ మేళాను వచ్చే ఆదివారం అనగా ఈనెల 26 న సింగరేణి ఆధ్వర్యంలో బెల్లంపల్లి పట్టణంలో నిర్వహించనున్నట్లు నిరుద్యోగ యువతకు వరం మెగా జాబ్ మేళా అని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు . అలాగే నిరుద్యోగ యువత జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని మేళాను సద్వినియోగం చేసుకోవాలని సీఎండీ ఎన్.బలరామ్ కూడా కోరారు . మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి లో మెగా జాబ్ మేళాకు సంబంధించిన ప్రచార పోస్టర్ ను హైదరాబాద్ సింగరేణి భవన్ లో గురువారం బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, సింగరేణి సీఎండీ ఎన్. బలరామ్ లు ఆవిష్కరించారు. ఈ ప్రాంత నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్, ఎన్. బలరామ్ లు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. జాబ్ మేళాలో పాల్గొన దలిచిన నిరుద్యోగ యువత పోస్టర్ లో ఉన్న క్యూఆర్ కోడ్ని స్కాన్ చేసి పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ మెగా జాబ్ మేళా ద్వారా నిరుద్యోగులు తమకు గల



విద్యార్హతలకు సంబంధించిన ఉద్యోగాలను ఎంచుకునే అవకాశం కల్పిస్తున్నామని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గతంలో సింగరేణి ఆధ్వర్యంలో రామగుండం, వైరా, మధిర, భూపాలపల్లిలో నిర్వహించిన జాబ్ మేళాల ద్వారా సుమారు 12 వేల మందికి పైగా ప్రైవేట్ కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందన్నారు . సింగరేణి సంస్థ ఇలాంటి మంచి కార్యక్రమాన్ని చేపట్టినందుకు ఎమ్మెల్యే గడ్డం వినోద్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జీఎం (కో ఆర్డినేషన్, మార్కెటింగ్) టి. శ్రీనివాస్ కూడా పాల్గొన్నారు .

## మంచిర్యాల ఐబి చౌరస్తా వద్ద ఐక్య జర్నలిస్టు సంఘాల నిరసన

మంచిర్యాల ,23,అక్టోబర్ ,(ప్రజాజ్యోతి ): ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా నిలుస్తూ, నిస్వార్థ సేవలందిస్తున్న మీడియాపై ఒక పార్టీకి చెందిన దుండగుల దాడులు హేయమైన చర్యని మంచిర్యాల ఐక్య జర్నలిస్టు సంఘాల నాయకులు అన్నారు .. గురువారం మంచిర్యాల ఐబి చౌరస్తా లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు .వరంగల్ జిల్లా కేంద్రంలో ఒక తెలంగాణ దిన పత్రిక కార్యాలయంపై జరిగిన దాడిని ఖండిస్తూ ఐక్య జర్నలిస్టు సంఘాల నాయకులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. పత్రికలపై మీడియాపై జరిగిన దాడి రాజ్యాంగంపై జరిగిన దాడి అని, అన్యాయాలను అక్రమాలను దోపిడీలను నిక్కచ్చితంగ సమాజానికి అందించే నాలుగవ స్తంభం అయిన మీడియాపై కక్షసాధింపు చర్యలకు పూనుకోవడం మానుకోవాలన్నారు. పత్రికలు, టీవీ ఛానళ్ళు ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతుకలని , పత్రిక కార్యాలయం పై దాడులకు పాల్పడిన వారిని గుర్తించి పోలీసులు చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో మీడియాపై దాడులకు పాల్పడితే రాష్ట్ర వ్యాప్తంగా పెన్ డౌన్ కార్యక్రమం చేపట్టి జర్నలిస్టుల సత్తా చాటుతామన్నారు . ఈ కార్యక్రమంలో ఐక్య జర్నలిస్ట్ సంఘాల నాయకులు రాజలింగు, చిట్ల రమేష్, , ఉమేష్, బొడ్డు మల్లేష్, వంశీ, రాజు పటేల్, పార్వతి సురేష్ రమేష్ రెడ్డి, రాజు, నరేష్, వెంకటస్వామి, ఏ . శ్రీనివాస్, డి తిరుపతి, పి సంతోష్, పార్వతి రాజేష్, సిద్ధార్థ్ తదితరులు పాల్గొన్నారు



# కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మళ్లీ దాడులు పెరిగాయి

**జిల్లా బిజెపి జిల్లా అధ్యక్షుడు బ్రహ్మానందం**

ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 23, (ప్రజా జ్యోతి): కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వ చ్చిన నాటి నుండి మళ్ళీ హిం దువులపై దాడులు పెరి గాయ ని బీజేపీ జిల్లా అధ్యక్షు లు బ్రహ్మానంద్ ఆరోపించారు. గో రక్షకుడు ప్రశాంత్ సింగ్ సో ను పై ఎంఐఎం గుండాల దాడి ని ఖండిస్తూ ఆదిలాబాద్ లో గురువారం పార్టీ శ్రేణులతో క లిసి నిరసన చేపట్టారు.ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ ను దగ్ధం చేసేందుకు బీజేపీ నా యకులు యత్నించగా, వారిని పోలీసులు అడ్డుకోవడంతో స్వ ల్ప తోపులాట జరిగింది. అనం తరం జిల్లా కలెక్టర్ రాజర్షి షా ను కలిసి వినతి పత్రం ఇచ్చా రు. ఈ సందర్భంగా అధ్యక్షులు బ్రహ్మానందం మాట్లాడుతూ గో రక్షకుడు ప్రశాంత్ పై విచ్చల వి డిగా గన్ తో దాడి చేసిన ఎంఐ ఎం గుండాను అరెస్టు చేయల ని, లేని పక్షంలో బీజేపీ ఆందో ళనలు మరింత ఉధృతం చే స్తుందన్నారు. గోవులను అక్ర మంగా తరలిస్తున్న వారిని, ల వ్ జిహాద్ పేరుతో హిందూ అ మ్మాయిలను వేధిస్తున్న వారిని వదిలేసి వాటిని అడ్డుకుంటు న్న హిందూవుల పైనే పోలీసు లు కేసులు పెడుతున్నారని ఆ రోపించారు. గో రక్షకుని పై దాడిని ఖండిస్తూ హైదరాబాద్ లో బీజేపీ శ్రేణులు నిరసన తె లుపితే తమ రాష్ట్ర అధ్యక్షు డు రామచంద్ర రావుని అరెస్టు చేశారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో పలువురు బీజే పీ నాయకులు,విజయ్, గటిక క్రాంతి. బీన్స్ రెడ్డి. స్వామి. ముకుంద. కాసర్ల శ్రీనివాస్ శైలేష్. రాకేష్ శ్రీనివాస్ పద్మవార రాకేష్ . కుమార్. పాల్గొన్నారు.

# బాధితులకు పరిహారం చెక్కు అందజేత

మంచిర్యాల ప్రతినిధి అక్టోబర్ 23 ప్రజా జ్యోతి: జిల్లాలోని మంచిర్యాల పట్టణ పరిధిలో గల జాఫర్ నగర్ లో విద్యుత్ ప్రమాదంలో ఇంటిని కోల్పోయిన బాధితులకు పరిహారం చెక్కుఅందజేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో విద్యుత్ ప్రమాదంలో ఇంటిని కోల్పోయిన బాధితులు చిట్టోజు శరణ్య కు 36 వేల రూపాయల పరిహారం చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మంచిర్యాల పట్టణంలోని జాఫర్ నగర్ ప్రాంతానికి చెందిన చిట్టోజు శరణ్య విద్యుత్ ప్రమాదంలో తన ఇంటిని కోల్పోయినందున, రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి సిఫారసు మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధి క్రింద బాధితులకు 36 వేల రూపాయల చెక్కును అందజేయడం జరిగిందని తెలిపారు. ప్రమాదం జరిగిన సమయంలో తక్షణ ఆర్థిక సహాయం క్రింద 7 వేల రూపాయలు అందించడం జరిగిందని తెలిపారుఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## కోర్సిని గంగాపూర్ గ్రామానికి బస్సు ప్రారంభం....

**చింతల మానేపల్లి:అక్టోబర్ 23,(ప్రజాజ్యోతి):** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా చింతలమానేపల్లిమండలం గంగాపూర్, కోర్సిని గ్రామానికి బస్సు సౌకర్యాము లేదని గత రెండు రోజుల క్రితం మండలపర్యటన లో భాగంగా సమస్య గ్రామస్తులు తెలిపారు. వెంటనే స్పందించి, సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు చొరవతో ఎన్నో సంవత్సరాల నుండి నుండి ఎదురుచూస్తున్న కల ఎమ్మెల్యే హరీష్ బాబు నెరవేర్చారు. మొన్న గంగపూర్ లో జరిగిన అభివృద్ధి కార్యక్రమంలోగంగా పూర్ కోర్సినీ ప్రజలు మాకు బస్సు సౌకర్యం కల్పించాలని, కోరగా చెప్పిన రెండు రోజులకే బస్సు వేయించడం ఎమ్మెల్యే కు ప్రత్యేక గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో బీజేపీ నాయకులు ,మాజీ జడ్పీటీసీ ఎల్ముల మల్లయ్య, తాజా మాజీ ఎంపీటీసీ రోజా సుధాకర్ , మాజీ సర్పంచులు నికాడి జగ్గయ్య కోద్దే శ్యామల సంతోష్ ఎల్బుల మోడీ దసురి సాయి,పిప్పిరి పోషన్న ,బిబ్బెర గణపతి ,అవినాష్ , నికడి హరి ,దండిక శంకర్ తొడేటి ఉషన్న , బీజేపీ కార్యకర్తలు ,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మంచిర్యాల ఐబి చౌరస్తా వద్ద ఐక్య జర్నలిస్టు సంఘాల నిరసన

**మంచిర్యాల .23,అక్టోబర్ .(ప్రజాజ్యోతి ):**ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా నిలుస్తూ, నిస్వార్థ సేవలందిస్తున్న మీడియాపై ఒక పార్టీకి చెందిన దుండగుల దాడులు హేమమైన చర్యని మంచిర్యాల ఐక్య జర్నలిస్టు సంఘాల నాయకులు అన్నారు .. గురువారం మంచిర్యాల ఐబి చౌరస్తా లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు .వరంగల్ జిల్లా కేంద్రంలో ఒక తెలంగాణ దిన పత్రిక కార్యాలయంపై జరిగిన దాడిని ఖండిస్తూ ఐక్య జర్నలిస్టు సంఘాల నాయకులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. పత్రికలపై మీడియాపై జరిగిన దాడి రాజ్యాంగంపై జరిగిన దాడి అని, అన్యాయాలను అక్రమాలను దోపిడీలను నిక్కచ్చితంగ సమాజానికి అందించే నాలుగవ స్తంభం అయిన మీడియాపై కక్షసాధింపు చర్యలకు పూనుకోవడం మానుకోవాలన్నారు. పత్రికలు, టీవీ ఛానళ్ళు ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతుకలని , పత్రిక కార్యాలయం పై దాడులకు పాల్పడిన వారిని గుర్తించి పోలీసులు చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో మీడియాపై దాడులకు పాల్పడితే రాష్ట్ర వ్యాప్తంగా పెన్ డౌన్ కార్యక్రమం చేపట్టి జర్నలిస్టుల సత్తా చాటుతామన్నారు . ఈ కార్యక్రమంలో ఐక్య జర్నలిస్ట్ సంఘాల నాయకులు రాజలింగు, చిట్ల రమేష్, , ఉమేష్, బొడ్డు మల్లేష్, వంశీ, రాజు పటేల్, పార్వతి సురేష్ రమేష్ రెడ్డి, రాజు, నరేష్, వెంకటస్వామి, ఏ . శ్రీనివాస్, డి తిరుపతి, పి సంతోష్, పార్వతి రాజేష్, సిద్దార్థ్ తదితరులు పాల్గొన్నారు



## వెంచర్లకు మట్టి సరఫరా చేస్తుంటే అధికారులు ఏం చేస్తున్నారు.

**మైనింగ్ అధికారుల తప్పుడు నివేదిక.**

**కలెక్టర్ వెంటనే చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే డిమాండ్.**

**లక్షెట్టిపేట, అక్టోబర్ 23(ప్రజాజ్యోతి):** వెంచర్లకు మట్టి సరఫరా చేస్తుంటే అధికారులు ఏం చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు ఆరోపించారు. గురువారం పట్టణంలోని ఐబి లో మాట్లాడుతూ... ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అంటూ తరలిస్తున్న మట్టిని వెంచర్ లకు సరఫరా చేసి దందా నిర్వహిస్తున్నారని అన్నారు. దండేపల్లి, లక్షెట్టిపేట మండలాల్లో మట్టిని అమ్ముకుంటున్న తీరుపై సంబంధిత మైనింగ్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గత కొన్ని నెలలుగా మట్టి తరలింపులో ఎన్నో అక్రమాలు జరుగుతున్నాయని, మేము ఆ అక్రమాల గురించి మైనింగ్ ఏ డీ ని వివరాలు కోరితే తప్పుడు సమాచారం ఇచ్చారని పలు పత్రాలను చూపించారు. అంతేకాకుండా మైనింగ్ అధికారులు ఇచ్చిన వివరాల కంటే ముందే కొన్ని ట్రాక్టర్లు, టిప్పర్లను పోలీసులు తాత్కాలికంగా సీజ్ చేసిన ఆధారాలు పేపర్లలో వచ్చాయాని వివరించారు. పేదలకు ఉచితంగా ఇందిరమ్మ ఇండ్ల కోసం సరఫరా చేయాల్సిన మట్టి, ఇసుక వ్యవహారాల్లో అవినీతి జరుగుతుందన్నారు. ఇండ్లు నిర్మించుకునే పేదలకు ఇది భారంగా మారిందని ఆవేదన



వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ ఈ విషయంలో తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇటీవల హాస్టల్ వార్డెన్ ఆత్మహత్య విషయంలో జిల్లా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో హాస్టల్స్ నిర్వహణ అధ్వానంగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డీసీఎమ్మెస్ చైర్మన్లు తిప్పని లింగయ్య, శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ నల్మాసు కాంతయ్య, మాజీ వైస్ చైర్మన్ పోడేటి శ్రీనివాస్ గౌడ్, పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు పాదం శ్రీనివాస్, చుంచు చిన్నయ్య, లక్షెట్టిపేట, దండేపల్లి మండలాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నిండు గర్భిణీ శ్రావణిని హత్యాచేసిన కుల అహంకారి శివార్ల సత్తయ్య కు ఉరిశిక్ష విధించాలి....



కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని దహెగాం మండలం గేర్రె గ్రామములో కుల అహంకారీ సి వార్ల సత్తయ్య నిండు గర్భిణీ అయినా శివార్ల శ్రావణి కత్తితో పొడిచి సభ్య సమాజం తలదించుకునే విధంగా గొడ్డలితో నడిరోడ్డుపై నరికిన చంపిన సంఘటనను తెలుసుకొని పరామర్శించిన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ జిల్లా కమిటీ సభ్యులు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ జాతీయ నాయకులు రేగుంట కేశవ్ రామ్ మాదిగ బేడ బుడగ జంగాల రాష్ట్ర కార్యదర్శి పస్తం అంజన్న మాదిగ మహిళా సమైక్య జిల్లా నాయకురాలు కొర్రి భాగ్యలక్ష్మి బీసీ ఆరే క్షత్రియ సంఘం నాయకుడు దామో దర్ ఎమ్మార్పీఎస్ జిల్లా మండల నాయకులు వివిధ కుల సంఘాల నాయకులు హత్యకు గురి అయిన శ్రావణి తల్లిదండ్రు లైన కలండి చిన్నయ్య తలండి అనూష లను విచారించడం జరిగింది చల్లండి చెన్నయ్య అనూష మాట్లాడుతూ మేము ఎస్టి పర్ధాన్ కులానికి చెందినవార ము మా కుమార్తె శ్రావణి సివర్ల శేఖర్ బీసీ బెస్త కులానికి చెందినవారు. ప్రేమించు కున్నందున ప్రేమ వివాహము గత రెండు సంవత్సరాల క్రితం చేయడం జరిగిందని అట్టి కులాంతర వివాహము తట్టుకోలేని కుల రాక్షసుడైన శివారుల సత్తయ్య కక్షబూని పథకం ప్రకారము మేము ఇంట్లో లేని సమయంలో మా ఇంట్లో ఉన్న నిండు గర్భిణీ శ్రావణి నీ కత్తితో పొట్టలో పొడిచి అనంతరము ఇంట్లో నుండి బయటికి నడిరోడ్డుపై తీసుకువచ్చి గొడ్డలి తో అతి కిరాతకంగా విచక్షణ నరికి చంపడం జరిగిందని, నా కుమార్తె మరణానికి కారకులైన చివర్ల సత్తయ్య చివర్ల కుమార్ చివర్ల కవిత శివారుల శేఖర్ నలుగురు కారకులనితెలిపారు. అనంతరం ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ జాతీయ నాయకులు రేగుంట కేశవ్ రామ్ మాదిగ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మౌంటెన్ జిల్లా కమిటీ సభ్యులు ఇతర కుల సంఘాల నాయకులు మాట్లాడుతూ మానవ రూపంలో ఉన్న నరరూప రాక్షసుడైన శివారుల సత్తయ్యను నడి బజారులో ఉరితీసి చంపాలని,లేదా అందరు చూస్తుండగా ఎన్కౌంటర్ చేసి చంపాలని, నిండు గర్భిణి శ్రావణి అతి కిరాతకంగా హత్య చేయడం సభ్య సమాజం తొలగించుకోవలసి వస్తుందని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే

**కులహంకారిసత్తయ్యను పబ్లిక్ గా ఉరితీసి చంపాలి.**

ఈ అగ్రవర్ణాల పాలనలో ఎస్సీ ఎస్టీలపై దాడులు దౌర్జన్యాలు హత్యలు హత్యాచారాలు కులదూషణలు పరువు హత్యలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి వీటిని అరికట్టడంలో అగ్రవర్ణ పాలకులు పూర్తిగా విఫలమవ ుతున్నారు. నిండు గర్భిణీ శ్రావణి ని హత్య చేసి వారం రోజులు గడుస్తున్నా ఈ నియోజకవర్గంలోని కాంగ్రెస్, బిజెపి, టిఆర్ఎస్ నాయకులు వచ్చి పరామర్శించకపోవడం సిగ్గుచేటు, నిరుపేదలైన ఎస్సీ ఎస్టీల ఓట్లు వేయించుకొని ప్రజాప్రతినిధులుగా చలామణి అవుతారే తప్ప నిరుపేదలకు అండగా నిలిచే ప్రజాప్రతినిధులే కరువయ్యారు ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి, హత్యకు గురి అయిన శ్రావణి కుటుంబాన్ని కి ఎక్స్గ్రేషియా 20 లక్షల రూపాయలు ఐదు ఎకరముల ప్రభుత్వ సాగు భూమి ఇందిరమ్మ ఇల్లు ప్రభుత్వ ఉద్యోగము వెంటనే ఇచ్చి ఆ ప్రభుత్వాన్ని అన్ని విధాల ఆదుకోవాలని భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా ఆ కుటుంబానికి అండగా నిలవాలని విజ్ఞప్తి డిమాండ్ చేస్తున్నాం ఈ సంఘటన నువ్వు బాధ్యులైన శివారుల సత్తయ్య కుమార్ కవిత శేఖర్లపై కేసులు నమోదు చేసి వెంటనే అరెస్టు చేసి శిక్ష ఇంచని వెడల ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో వివిధ ఎస్సీ ఎస్టీ కుల సంఘాల ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా ధర్నాలు, రాస్తారోకో లాంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ఇట్టి కార్యక్రమంలో కట్టెకోల హనుమంతు, కొర్రి భాగ్యలక్ష్మి, చంద్రగిరి సుదర్శన్, రేగుంట మహేష్, మేకల శంకర్,దైగం మండల ఇన్చార్జి జిల్లా పెల్లి మహేష్,కంబాల రామయ్య, గొలుసుల పోశం,మేడి జింపేష్ చంద్రగిరి రవీందర్, నక్క విజయ్, తదితరులు పాల్గొన్నారు.